# రైతాంగ మహోన్నత నాయకుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి

**చేగుంట వాస్తవ తెలంగాణ,12/09/2026** చేగుంట :రైతాంగ హక్కుల కోసం, అన్నదాతల సంక్షేమం కోసం తన జీవితాన్నే ధారపోసిన మహోన్నత కమ్యూనిస్టు నాయకుడు, ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారి మరణం మొత్తం వ్యవసాయ రంగానికి, రైతు ఉద్యమానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ పేర్కొన్నారు. స్థానిక చేగుంట పట్టణంలోని ఇన్స్పెక్టర్ బంగ్లా (ఐబీ) లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్ది లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన సారంపల్లి మల్లారెడ్డి గారి సంస్మరణ సభ జరిగింది. మల్లారెడ్డి గారి పోరాట పటిమను, రైతు రక్షణ కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సభలో శోభన్ మాట్లాడుతూ, ఈ రోజు మన మధ్య కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారు భౌతికంగా లేరనే చేదు నిజం మన గుండెలను పిండివేస్తోంది. తెలంగాణ నేల కన్న వీరపుత్రుడు, వ్యవసాయ రంగాన్ని, రైతు సంక్షేమాన్ని తన శ్వాసగా మలుచుకున్న మహోన్నత నాయకుడు మల్లారెడ్డి గారు. వారి మరణం మన రైతు ఉద్యమానికి, కమ్యూనిస్టు పార్టీకి, మొత్తం వ్యవసాయ రంగానికి తీరని లోటు. ఏ రంగంలోనైనా ఉద్యమించడం వేరు, రైతాంగ హక్కుల కోసం త్యాగ నిరతితో తన జీవితాన్నే ధారపోయడం వేరు. సారంపల్లి మల్లారెడ్డి గారు ఆ రెండో కోవకు చెందిన అరుదైన నాయకుడు. ఎండనక, వాననక అహోరాత్రులు రైతుల కష్టాలను తన కష్టాలుగా భావించారు. ఎక్కడ రైతుకు అన్యాయం జరిగినా, ఎక్కడ కౌలు రైతుకు హక్కులు కాలరాయబడినా, ఎక్కడ పంటకు మద్దతు ధర దక్కక అన్నదాత కన్నీరు పెట్టినా మొదటి గొంతుకగా నిలిచింది మన మల్లారెడ్డి గారే. ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకుడిగా, తెలంగాణ రైతు సంఘం మార్గదర్శకుడిగా వారు చేసిన పోరాటాలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయి.



స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు కోసం, సాగునీటి ప్రాజెక్టుల సమగ్ర కేటాయింపుల కోసం, విపత్తుల్లో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కోసం ఆయన ధర్నాలు, ముట్టడులు మాత్రమే కాదు... సుదీర్ఘమైన అధ్యయనంతో కూడిన పోరాటాలు చేశారు. ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యవసాయానికి తగిన నిధులు దక్కాలని, కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు రావాలని ఆయన నిరంతరం తపించేవారు.నాయకత్వం అంటే కేవలం వేదికలపై మాట్లాడటం కాదు, క్షేత్రస్థాయిలో రైతుతో కలిసి నడవడమేనని ఆయన నిరూపించారు. సామాన్య కార్యకర్త నుంచి అఖిల భారత స్థాయి నాయకుడిగా ఎదిగినా ఆయన జీవితంలో ఎన్నడూ నిరాడంబరతను, అమాయకత్వంతో కూడిన ఆత్మీయతను వదల్లేదు. చిరునవ్వుతో పలకరిస్తూనే, రైతు విరోధి విధానాలపై సింహంలా గర్జించే తత్వం ఆయనది. కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి గారికి మనం ఇచ్చే నిజమైన సంస్మరణ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే. ఆయన కోరుకున్నట్లుగా రైతాంగాన్ని ఒకతాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం, మెరుగైన వ్యవసాయ విధానాల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘన నివాళి. ఆయన చూపిన ఉద్యమ బాటలో పయనిస్తామని, రైతాంగ ప్రయోజనాల కోసం తుది శ్వాస వరకు పోరాడుతామని ఈ సంస్మరణ సభ వేదికగా ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మద్ది లక్ష్మీ నరసయ్య, సిఐటియూ జిల్లా అధ్యక్షులు బాలమణి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అయిత దివాకర్, మహమ్మద్ రఫీ, బోయిని నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శులు సీహెచ్ లచ్చ గౌడ్, భాస్కర్, భిక్యా నాయక్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి..**
**డీజేలకు అనుమతి లేదు..రాత్రి 10 గంటల వరకే స్పీకర్ల వినియోగం. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు.**






**వాస్తవ తెలంగాణ,** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. మండపాల వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ టౌన్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్ల గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసి అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వినియోగించరాదని, డీజేలకు అనుమతి లేదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మేడ్చల్ రామస్వామి ఎన్నిక

**తూప్రాన్ మనోహరబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి బి.నాగరాజు యాదవ్ సెప్టెంబర్ 12:–** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా మేడ్చల్ రామస్వామి అధికారికంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రకటించారు. వీరితోపాటు తూప్రాన్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సర్గల వినీత్ కుమార్ ఎన్నికయ్యారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మనోహ రెస్టారెంట్ వద్ద వీరి ఇరువురికి అధికారికంగా నియామక పత్రాన్ని రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తాడేపు మహేందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాకు ఇచ్చిన ఈ పదవిని సొంత లాభాపేక్ష కోసం కాకుండా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు గరిగే నరసింగారావు, అధికార ప్రతినిధి సత్యనారాయణ, నాయకులు చిట్టి మిల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, టేక్మాల్ వెంకట్ రెడ్డి, నాగరాజు గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, వెన్నెల్లి కృష్ణ, బక్క శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, ఎస్. కిట్టు, రేకల నయాందాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి ఆశయాల కోసం పోరాడుతాం

**ప్రజా ఉద్యమాల్లో ఆయన పోరాట స్ఫూర్తి మార్గదర్శకం.**
**సీపీఎం జిల్లా కార్యదర్శి కే. నర్సమ్మ.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** ప్రజా ఉద్యమాల ధృవతార, సీపీఐ(ఎం) అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి కే. నర్సమ్మ అన్నారు. సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సీతారాం ఏచూరి తనదైన ముద్ర వేశారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని తెలిపారు. సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహనతో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించారని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రజా ఐక్యత కోసం కృషి చేశారని తెలిపారు. మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావిగా, అద్భుత వక్తగా, రచయితగా సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ప్రజల కోసం జరిగే ప్రతి ఉద్యమంలో ఏచూరి ఆలోచనలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తి మార్గదర్శకంగా నిలుస్తాయని నర్సమ్మ అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, కే. మల్లేశం, ఎన్‌పీఆర్‌డీ జిల్లా నాయకులు యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**–గణేశ్ నవరాత్రుల సందర్భంగా తూప్రాన్ లో శాంతి కమిటీ సమావేశం**
**–ముఖ్య అతిథిగా పలు సూచనలు చేసిన తూప్రాన్ డీఎస్పీ నరెందర్ గౌడ్**

**సెప్టెంబర్ 12 వాస్తవ తెలంగాణ ప్రతినిధి:–** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఈరోజు తూప్రాన్ పట్టణంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.శాంతి భద్రతలు,మత సామరస్యం,ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు మరియు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు.ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్,ఎంఆర్వో చంద్రశేఖర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు ఏఈ వెంకటేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి,కౌన్సిలర్లు రాథోడ్ జైపాల్ నాయక్,బైరం సత్యలింగం,చెలిమెల రాములు, అన్నపూర్ణ నారాయణ గుప్త , సబిత నాగేష్, ఐలేష్ యాదవ్,బొడ్డు రాధా శ్రీనివాస్,చంద అశోక్,మన్నె స్వామి,సత్యనారాయణ,స్వప్న నాగరాజు గౌడ్, జ్యోత్స్న వేణు, వినాయక మండపం కమిటీ సభ్యులు ప్రభుత్వ అధికారులు , పోలీస్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్** మెదక్: జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ డే కార్యక్రమంలో భాగంగా మెదక్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నేడు కుల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామం, పాపన్నపేట మండలంలోని లక్ష్మీనగర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందిస్తున్న సేవలు, ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న అభ్యంతరాలు, దరఖాస్తులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో మ్యాపింగ్ కాని కేసులు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను అధికారులు, సిబ్బందితో కలిసి ధృవీకరించారు. ఓటర్ల జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటరు కంపియన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహాయాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి.. డీజేలకు అనుమతి లేదు.. రాత్రి 10 గంటల వరకే స్పీకర్ల వినియోగం. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు.






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. మండపాల వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ టౌన్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్ల గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసి అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వినియోగించరాదని, డీజేలకు అనుమతి లేదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ కోరారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో ఒక్కరోజులో 25 ప్రసవాలు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా** మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో ఒక్కరోజులోనే 25 ప్రసవాలు చేసిన వైద్యురాలు గత గురువారం 10/09/2026ఉదయం 9 గంటల నుండి 11/09/2026.శుక్రవారం ఉదయం 9 గంటల వరకు దాదాపు గంటకు ఒక్క ప్రసవం చొప్పున 25 ప్రసవాలు చేసిన డాక్టర్ కీర్తి శ్రీ, రికార్డ్ సృష్టించగా ఈరోజు అనగా నిన్న 11/09/2026.శుక్రవారం నుండి 12/09/2026.శనివారం ఉదయం వరకి 23 ప్రసవాలు చేసినట్లు సీనియర్ వైద్యురాలు ప్రియదర్శిని, నాగ సింధుజ తెలియజేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న తక్షణ చర్యలు, సిబ్బంది సహకారం వలన ఈ ప్రసవాలు పూర్తి చేసినట్లు ప్రసవాలు ఐన బాలింతలు,చిన్నారులందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు, గత ఆగస్టు నెలలో 382 ప్రసవాలు చేసినామని హాస్పిటల్ సిబ్బంది, అధికారులు సూపర్ ఇంటెండెంట్ అశోక్ కుమార్, ఆర్ ఎం ఓ శ్రీధర్ అందరి సహాయ సహకారం అందించారని ఇంకా ఎంతమంది వచ్చిన ప్రసవాలు చేస్తామని డాక్టర్లు తెలియజేశారు.

# పర్యావరణ సంరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

**–తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్,వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి బి నాగరాజు యాదవ్ సెప్టెంబర్ 12:-** వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశీ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజనీ రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డిలు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అలాగే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో సామరస్య పూర్వకంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.రంగుల విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల రసాయనాలతో నీరు కలుషితమై దీని వల్ల వచ్చే అనర్థాలను స్థానిక ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది మెప్మా సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో వీరశైవ లింగాయత్ సమాజం ఘనంగా సత్సంగం ముగింపు కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా.సదాశివపేట పట్టణంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఎడ్ల బజారులో బసవేశ్వర మందిరం లో పెద్దలు శివశ్రీ నల్ల బసవరాజ్ సార్ ఏర్పాటు చేసిన నెల రోజుల సత్సంగ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ముగిసింది. ఈ సందర్భంగా సమాజ అధ్యక్షులు గందిగా రాజు మాట్లాడుతూశివశ్రీ నల్ల బసవరాజ్ సార్ రచించిన సూక్ష్మ శరీరం పుస్తకంలోని ఆధ్యాత్మిక విషయాలను నెల రోజుల పాటు ప్రతిరోజూ సత్సంగం ద్వారా భక్తులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక చింతన, సద్గురువుల బోధనలు, భక్తి మార్గం, సమాజ సేవ వంటి అంశాలపై అవగాహన కలిగిందన్నారు. సత్సంగంలో పాల్గొన్న వక్తలు ఆధ్యాత్మిక జీవన విధానం, సద్గురువుల బోధనలు, భక్తి మార్గం, సమాజ సేవ యొక్క ప్రాధాన్యతను వివరించారు. భక్తి, ధర్మం, సత్యం, సేవా భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజ కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ.. పెద్దలు శివశ్రీ నల్ల బసవరాజ్ సార్ మన సమాజ సభ్యులుగా ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. గత కొంతకాలంగా వారు నిరంతరం ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. ఈసారి బసవేశ్వర మందిరంలో 30 రోజుల పాటు ఏకధాటిగా 'సూక్ష్మ శరీరం' పుస్తకంలోని అంశాలతో పాటు భగవద్గీతలోని శ్లోకాలపై వివరణ ఇవ్వడం అభినందనీయమన్నారు. వక్తలు తేదీల్ బసవరాజ్, సిద్ధికేరి లోకేష్ మాట్లాడుతూ.. నెల రోజుల పాటు ప్రతిరోజూ సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, కోశాధికారి అమరాధి రాచన్న, సమాజ సభ్యులు, బసవరాజు,సింధోల్ రవి, దేశెట్టి శేఖర్, షాబాద్ వీరన్న,వస్కర్ అంజప్ప,లోకేష్,మల్లు,సాయిబాబా, కృష్ణ, విట్టల్ రెడ్డి, హనుమంతరావు, కుమార్ గౌడ్ రాములు బీంరావ్,సమాజ సభ్యులు వీరశైవ లింగాయత్ మహిళా విభాగం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్సంగం ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్



**వాస్తవ తెలంగాణ** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా తూప్రాన్ మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశి రెడ్డి కమిషనర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.చైర్మన్ రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే ప్రతిష్టించి పర్యావర నాన్ని పరిరక్షించాలని, ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతావరణం లో పండుగను జరుపుకోవాలని, కెమికల్స్ వల్ల వచ్చే అనర్తాలను ప్రజలకు వివరించారు. మున్సిపల్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకటరామిరెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాగర్, ఉపాధ్యక్షులు ఏవి.శ్రీధర్‌రావు, కే.నరోత్తమరెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్ జాయింట్ సెక్రటరీ డి.రాజు, సీనియర్ జర్నలిస్టులు కొలనుపాక చంద్రమౌళి, పి.మహేందర్‌రెడ్డి, మండల శ్రీశైలం తదితర జర్నలిస్టులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# మట్టితో గణనాథుడు.. పర్యావరణానికి మేలు!

## ఐదు వేల పర్యావరణహిత విగ్రహాల పంపిణీ







**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో ఐదు వేల పర్యావరణహిత మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావు, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. భక్తితో వినాయక చవితిని నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. 'గ్రీన్ గణేష్––పర్యావరణహిత వినాయక చవితి' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలషె పంపిణీ చేపట్టిన యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 నిర్వాహకులు, సభ్యులను అభినందించారు.

# చౌటకూర్ మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా - ప్రకృతిని చెరబడుతున్న అధికార పార్టీ నేతలు

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 12** రాత్రి వేళల్లో అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు శివంపేట, సుల్తాన్పూర్ శివారులో గుట్టలు మాయం మొరం, మట్టి కోసం లోతైన గుంతలు పట్టుబడిన శివంపేట సర్పంచ్ భర్త అక్రమ మట్టి దందా అధికారులకు పట్టించిన గ్రామస్తులు చౌటకూర్: అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తాము అధికారంలో ఉన్నామన్న ధీమాతో ప్రకృతి సంపదను చెరబడుతున్నారు. ఒక్క రోజు కాదు... రెండు రోజులు కాదు. అధికారంలో ఉన్నా లేకపోయిన ఏళ్ల తరబడి వారి దం దాకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు, గుట్టలు, చెరువులు, కుంటలు, మంజీర నదిలోని ఇసుక మేటలు వారి కల్పతరువుగా మారాయి. ఈ దండా ఎక్కడో సుదూర ప్రాంతంలో జరుగుతుందనుకు 0టే పొరపాటు పడినట్లే.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న చౌటకూర్ మండలం శివంపేట, తాడ్దానిపల్లి, సుల్తాన్పూర్, గొంగ్లూరు శివారు ప్రాంతాల్లోని అసైన్, ప్రభుత్వ భూములను ఎంచుకుని మట్టి మాఫియా రాజ్యమేలుతున్నది. రాత్రి వేళల్లో జరుగుతున్న ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నది. సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించడంతో రోడ్డుకు ఇరువైపుల పదుల సంఖ్యలో వెంచర్లు వెలిశాయి. ఆ వెంచర్లలో ఫార్మేషన్ రహదారులకు మొరం అవసరం. ఇక సంగారెడ్డి, కంది మండలాల పరిధిలోని గిరిజన తండాల్లో ఇబ్బడిముబ్బడిగా అక్రమంగా, అనుమతి లేకుండా ఇటుక బట్టీలు వెలిసాయి. ఇటుక తయారీకి అవసరమైన మట్టిని ఆయా గ్రామాల శివారు ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, అసైన్డ్, ప్రభుత్వ భూముల నుండి తరలిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు మాఫియా అవతారమెత్తి రూ.కోట్లు గడిస్తున్నారు. సెలవు రోజులు వచ్చాయంటే చాలు మట్టి మాఫియాకు పంట పండినట్లే. సెలవుల్లో అధికారులెవరూ అటూ వైపు కన్నెత్తి చూడరన్న ఆలోచనతో అక్రమ వ్యాపారాన్ని యదేచ్ఛగా సాగిస్తున్నారు. అడిగేవారు లేరని.. ఆపేవారు రారన్న ధైర్యంతో ఎక్సవేటర్లు, భారీ డంపర్లు, టిప్పర్లతో చెరువులు, కుంటలు, అసైన్డ్, ప్రభుత్వ భూముల వద్దకు చేరుకుని తెల్లావారే వరకు వందలాది ట్రిప్పుల్లో మట్టి, మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- శివంపేట, సుల్తాన్పూర్లలో గుట్టలు మాయం...**

శివంపేట, సుల్తాన్పూర్, తాడ్దాన్ పల్లి, గొంగ్లూరు తదితర గ్రామాలలో గుట్టలను మాయం చేస్తున్నారు. ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు, గుట్టలు, చెరువులు, కుంటలతో పాటు మంజీర నదిలో వరద నీటి ప్రవాహానికి ఏర్పడిన ఇసుక మేటలను సైతం మాపియా వదలడం లేదు. దందా కోసం ప్రత్యేకంగా ఎక్సవేటర్లు, భారీ డంపర్లు, టిప్పర్లను కొనుగోలు చేసుకున్నారు. సరిపోని పక్షంలో ఇతర ప్రాంతాల నుండి అద్దెకు తీసుకు వచ్చి దందా చేస్తున్నారు. శివంపేట శివారులోని లొద్దికుంటతో పాటు అదే ప్రాంతంలో సహజంగా వెలసిన మట్టి గుట్టలు కనిపించకు ండా పోయాయి. అక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇక సుల్తాన్పూర్, తాడ్దానిపల్లి, గొంగ్లూరు శివారు ప్రాంతాల్లో మొరం, మట్టి కోసం లోతైన గుంతలు తవ్వారు. ఆ గుంతల్లోకి డంపర్లు, టిప్పర్లు వెళ్లేందుకు ప్రత్యేక ర్యాంపును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు అక్రమార్కులకు ఆదాయవనరుగా మారిపోయాయి. పగటిపూట ప్రశాంతంగా ఉండే ప్రాంతాలు, రాత్రి కాగానే ఎక్సవేటర్లు, డంపర్లు, టిప్పర్ల హోరుతో మార్మోగుతున్నాయి. అనుమతులు లేకపో నా యదేచ్ఛగా మట్టిని తవ్వి వాహనాల్లో తరలిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అక్రమ సంపాదన కోసం అక్రమార్కులు భారీగా లోతైన గుంతలు తవ్వి మట్టిని తరలిస్తుండటంతో భవిష్యతులో ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసి నీరు నిండితే పశువులు, రైతులు ఎవరైనా నీటి గుంతల్లో పడితే మరణించే ప్రమాదముంటుందని బెంబెలెత్తిపోతున్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపద కనుమరుగు కావడంతో పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.

**. కనుమరుగవుతున్న ప్రకృతి సంపద....**



నాడు దట్టమైన గుట్టల పచ్చని అడవితో పక్షుల కిలకిలలు, జంతువుల అరుపులతో, ప్రకృతి అందాలు. విలువైన సం పదలతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో అటుగా వెళ్లే ప్రజలకు కనువిందు చేసేది. గడిచిన దశాబ్ద కాలం నుండి ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోవడం, వెంచర్లు వెలువడంతో అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. ప్రకృతి సిద్ధమైన గుట్టలు, అడవులు, మట్టి, ఇసుకను తరలిస్తూ ప్రకృతి సంపదను కనుమరుగు చేస్తు న్నారని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రశ్నిస్తే బెదిరింపులా..**

గ్రామాల మీదుగా అక్రమంగా, అనుమతి లేకుండా వెళ్తున్న డంపర్లు, టిప్పర్లలో మట్టి తరలిస్తుండగా అడ్డుకుని ప్రశ్నిస్తున్న యువకులు, గ్రామస్తులు, రైతులను మట్టి మాఫియా బెదిరింపులకు గురి చేస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాము మంత్రి అనుచరులమంటూ, తమను ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం తాడ్దానిపల్లి సర్పంచ్ పామెనొల్ల అంజమ్మ తనయుడు కాశీనాథ్ టిప్పర్లను అడ్డుకోగా బెదిరింపులకు గురి చేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలతో భారీ గుంతలు ఏర్పడుతున్నాయని, భవిష్యత్తులో వ్యవసాయ భూములు, రహదారులు, పరిసర ప్రాం తాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ డంపర్లు. టిప్పర్ల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, మట్టి, మొరం తరలిస్తున్న వాహనాలు, యంత్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో జరిగిన తవ్వకాలపై సమగ్ర సర్వే నిర్వహించి,అక్రమాలకు పాల్పడిన వారిపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కోరుతున్నారు.ఇంత పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడుతున్నా అధికారులకు కనిపించడం లేదా? ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఎవరిది? అంటూ రైతులు, యువకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**- శివంపేట సర్పంచ్ భర్త అక్రమ మట్టి దందా...**

- పట్టుబడిన టిప్పర్లు.. పోలీస్ స్టేషన్ కు తరలింపు...శివంపేట గ్రామ శివారులోని లొద్దికుంట ప్రాంతంలో శుక్రవారం రాత్రి మట్టి తరలించేందుకు ఎక్సవేటర్, టిప్పర్లు వెళ్లాయి. దీనిని గమనించిన అదే గ్రామానికి చెందిన చౌటకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరత్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అలీం అధ్వర్యంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని మట్టి తరలింపును అడ్డుకున్నారు. ఎక్సవేటర్, టిప్పర్ ఎవరివని మట్టి ఎక్కడికి తరలిస్తున్నారంటూ డ్రైవర్లను ప్రశ్నించగా శివంపేట సర్పంచ్ భర్తకు చెందినవని తెలియజేశారు. ఏళ్ల తరబడి సాగుతున్న మట్టి దందాకు చెక్ పెట్టేందుకు నడుం బిగించిన గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. స్పందించిన రెవెన్యూ గిర్దావర్ లింగాగౌడ్, జీపీవో ఈశ్వర్లు సంఘటన స్థలానికి తరలివచ్చారు. మట్టిని తరలిస్తున్న ఎక్సవేటర్, టిప్పర్ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరత్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అలీం. యువకులు పట్టుబట్టారు. వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించాలని గిర్దావర్ లింగాగౌడ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాహనాలను తాడ్దానిపల్లి టోల్ ప్లాజా వద్ద ఉంచాలని సూచించగా గ్రామస్తులు అంగీకరించలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తామంటూ హెచ్చరించడంతో చేసేది లేక పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కంటెంట్..**

శివంపేట సర్పంచ్ భర్త రాజకీయ అండతో అక్రమ మట్టి దందా చేస్తూ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ. మట్టి వ్యాపారం చేస్తున్నారంటూ తయారు చేసిన కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మట్టి దోపిడీని అడ్డుకున్న చౌటకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరత్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అలీం, ఇతర యువకులు ప్రకృతి వనరులు దోపిడీ అంటూ ప్రత్యేకంగా కంటెంట్లు తయారు చేశారు. వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మట్టి దందా చేస్తున్న సర్పంచ్ భర్త, అడ్డుకున్న నాయకులు, యువకులు అధికార పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం.

## ఉప్పల్ లో 32 కుటుంబాలకు 18.64లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదలయ్యాయి. వివిధ డివిజన్లకు చెందిన మొత్తం 32 పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.18,64,400 విలువ గల చెక్కులను శుక్రవారం మందుముల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాగా, కష్ట కాలంలో తమకి అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి కి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం మాజీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ టిల్లు ముదిరాజ్ ముజిబ్ జానీ భాయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ ఆల్వాల్ /.-** విజయ్ విహార్ కాలనీలో వనమహోత్సవ కార్యక్రమం జీవకోటి మనుగడకు ప్రాణవాయువు ఎంతో ముఖ్యమని, కాలుష్య నియంత్రణ కు చెట్లు నాటి పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. మచ్చబొల్లారం పరిధిలోని విజయ్ విహార్ కాలనీలో శనివారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, 191 డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, 190 డివిజన్ అధ్యక్షులు లడ్డు రెడ్డి (నరేందర్ రెడ్డి)లు కాలనీ అధ్యక్షుడు చెరుకు నరేష్ రెడ్డి లతో కలిసి కాలనీ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మాట్లాడుతూ రోజు రోజుకు చెట్లు హరించుకు పోతున్నాయని, చెట్లు మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్, స్వచ్ఛమైన గాలి, నీడను అందిస్తాయని, వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో, వన్యప్రాణులను సంరక్షించడంలో, సమతుల్య పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వేగవంతమైన పట్టణీకరణ మరియు అటవీ నిర్మూలన వలన అనేక అడవులు, పచ్చని ప్రదేశాలు నశించి పోయాయని, చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్న బలమైన సందేశం ద్వారా మాత్రమే , సుస్థిర భవిష్యత్తు కోసం చెట్లను కాపాడటానికి, నాటడానికి మరియు సంరక్షించడానికి మనం ప్రతి ఒక్కరినీ ప్రేరేపించగలమన్నారు. చెట్లు మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్, స్వచ్ఛమైన గాలి, నీడను అందిస్తాయని, వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో, సమతుల్య పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్న ఈ తరుణంలో చెట్లు నాట్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణాన్ని రక్షించడానికి తమ వంతు పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంపత్, శ్రీనివాస్, అలోక్ రెడ్డి, సాయికిరణ్, సందీప్, వెంకటేష్, రవీందర్, నవనీత్, ప్రసాద్, కృష్ణ రావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, భరత్, రఘు, దేవ, తదితరులు పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**సూరారం వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుని వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీ వినాయకుడు--పరమశివుని ఇతివృత్తంతో సంప్రదాయ నాటికలను ప్రదర్శించారు. చిన్నారుల నృత్యాలు, వేషధారణలు, నాటికలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ వినాయకుని గొప్పతనం, ఆయన విశిష్టత, విద్యార్థులు వినాయకుని నుంచి నేర్చుకోవాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఐ. కిషన్ విద్యార్థులను అభినందిస్తూ, నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో విద్యతో పాటు సంప్రదాయం, సంస్కృతి, విలువలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. అలాగే పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను చిన్నారులకు పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వినాయక చవితి వేడుకలు విద్యార్థుల్లో భక్తి, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేలా ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా జరిగాయి.

# పేద ఇంజనీరింగ్ విద్యార్థిని కి రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ఆర్థిక సహాయం




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాఆర్థిక సహాయం రోగటి దేవిక కొండాపూర్ మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన పేద బాలిక చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు సంగారెడ్డి బాలసదన్ ఉండి 10 వ తరగతి పాలిటెక్నిక్ పూర్తి చేసి అరోరా ఇంజనీరింగ్ కాలేజ్ లో 3 వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతుంది. కళాశాల ఫీజు చెల్లించడానికి ఇబ్బంది ఉందని విశ్రాంత మండల విద్యాధికారి




తెలుసుకొని రోటరీ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి తో చర్చించి ఈ సంవత్సరం కళాశాల ఫీజు పది వేలు రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ సి హెచ్ అంజయ్య, కార్యదర్శి కమలాకర్ రాజు విశ్రాంత మండల విద్యాదికారి డి అంజయ్య రోటరీ సభ్యులు పాల్గొన్నారు,

# సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాలలో బీజేపీ నాయకుల కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాలలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు చేరువగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై కార్యశాలలో చర్చించారు. జిల్లాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# థ్రెడ్ ఆర్ట్‌తో జగ్గారెడ్డిని కలిసిన విద్యార్థిని భవాని

**భూమి సమస్య పరిష్కారమైతే చదువు కొనసాగిస్తానని వినతి**
**10 రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటం రూపొందించిన భవాని**
**కలెక్టర్‌ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**



**రాయికోడ్, సెప్టెంబర్ 12 (వాస్తవ తెలంగాణ):** చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో చిక్కుకోవడంతో చదువు కొనసాగించాలా.. లేక ఆపేయాలా అన్న సందిగ్ధంలో పడింది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన విద్యార్థిని భవాని. అయితే తన చదువును మధ్యలో ఆపకుండా లక్ష్యాన్ని చేరుకోవాలనే పట్టుదలతో ఆమె చేసిన ప్రయత్నం ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచింది.

కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని మోడల్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. ప్రస్తుతం అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఏసీసీఏ) కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసిన ఆమె.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది.

**12 ఏళ్లుగా భూమి వివాదం**

భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించడం కోసం ఆ భూమిపైనే కుటుంబం ఆశలు పెట్టుకుంది. అయితే గత 12 సంవత్సరాలుగా భూమి వివాదంలో ఉండటంతో దానిని విక్రయించలేని పరిస్థితి నెలకొంది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.

**చదువు ఆపేయాలని తండ్రి చెప్పినా..**

కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చదువు మానేయాలని తండ్రి సూచించినప్పటికీ.. శివాని మాత్రం చదువును మధ్యలో ఆపేందుకు సిద్ధపడలేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తిరిగి చదువు కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకోవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కారం చూపగలరనే నమ్మకంతో కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది.

**10 రోజులు శ్రమించి థ్రెడ్ ఆర్ట్**

జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలని భావించిన భవాని.. చిన్నప్పటి నుంచే తనకున్న ఆర్ట్‌పై ఆసక్తిని ఉపయోగించుకుంది. ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ (ధారలతో చిత్రపటం) తయారీని నేర్చుకుంది. అనంతరం ఏకంగా పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని స్వయంగా రూపొందించింది. చిత్రపటం సిద్ధమైన తర్వాత దానిని జగ్గారెడ్డికి అందించే అవకాశం కోసం ప్రయత్నించింది. చివరకు గ్రామానికి చెందిన పరిచయస్తుల సహకారంతో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్‌లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసింది.

**చిత్రపటం వెనుక కథ తెలుసుకున్న జగ్గారెడ్డి**

భవాని పది రోజుల పాటు శ్రమించి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డి స్వీకరించారు. ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తన కుటుంబ పరిస్థితిని భవాని వివరించింది. తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి 12 ఏళ్లుగా వివాదంలో ఉందని, రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్‌లో ఉండటంతో చదువు కొనసాగించలేకపోతున్నానని తెలిపింది. భూమి సమస్య పరిష్కారమైతే తిరిగి చదువు కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని జగ్గారెడ్డికి వివరించింది. భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి.. భూమి సమస్యపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువును మధ్యలో ఆపకుండా పట్టుదలతో ముందుకు సాగాలని శివానిని ప్రోత్సహించారు. చిత్రపటం బహుమతిగా ఇవ్వడానికి వెళ్లిన భవాని.. తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వచ్చింది. ఆమె రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ ఒక చిత్రపటం మాత్రమే కాదు.. చదువుకోవాలనే తపనకు, కుటుంబాన్ని నిలబెట్టాలనే బాధ్యతకు, సమస్యను అధిగమించాలనే పట్టుదలకు ప్రతీకగా నిలిచింది.

# పర్యావరణహిత పూరి జగన్నాథ రూపంలో పేపర్ గణనాథుడు

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్** /.ప్రభుత్వం తమలాంటి కళాకారులకు సహకరించాలి. అందరి ప్రశంశాలు అందుకుంటున్న ఆర్టిస్ట్ క్రాంతి కుమార్ వినాయక చవితి వచ్చిందంటే చాలు.. ఎక్కడ చూసినా గణనాథుడి విగ్రహాల సందడే కనిపిస్తుంది. అయితే పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా, భక్తి, కళతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, పేపర్‌తో వినాయక విగ్రహాలను తయారు పర్యావరణాన్ని కాపాడమే తమ లక్ష్యమని, పేపర్ గణనాథుడి కళాకారుడు క్రాంతి కుమార్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పేపర్ గణనాథులను తయారు చేస్తున్న క్రాంతి కుమార్ ను స్థానిక ప్రజలు భక్తులు వారిని అభినందిస్తున్నారు. ప్రతి ఏడాది వినూత్నంగా విగ్రహాలను రూపొందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ... గత ఏడాది పూరి జగన్నాథం ఆలయాన్ని దర్శించుకోవడం జరిగిందని, అదే రూపంలో పేపర్ గణనాథుని తయారు చేసి పర్యావరణాన్ని కాపాడాలనే ఈ ఏడాది మరింత ప్రత్యేకంగా పూరి జగన్నాథ స్వామి రూపంలో, అయ్యప్ప స్వామి రూపంలో గణనాథుడి విగ్రహాలను తయారు చేసినట్లు తెలిపారు. ఎంతో కళాత్మకంగా రూపొందించిన ఈ విగ్రహాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పేపర్‌తో తయారు చేసే గణనాథుల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలకు బదులుగా, ప్రకృతికి అనుకూలమైన, పేపర్, కాటన్ బాక్స్, మైదాపిండి పదార్థాలను ఉపయోగించి అది తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చని సూచించారు. భక్తితో వినాయకుడిని పూజించడంతో పాటు.. పర్యావరణాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇక పర్యావరణహిత పేపర్ గణనాథుల తయారీని మరింత ప్రోత్సహించేందుకు, యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. తమలాంటి కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి.. అవసరమైన సహకారం,



అవకాశాలు కల్పిస్తే మరింతమంది కళాకారులు పర్యావరణహిత విగ్రహాల తయారీకి ముందుకు వస్తారని ఆయన అన్నారు. గత 15 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, తన కళకు భక్తిని జోడిస్తూ పేపర్ గణనాథులను తయారు చేస్తున్న క్రాంతి కుమార్ ప్రయత్నం నిజంగా అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూ.. భక్తిని చాటుదాం. పర్యావరణహిత గణనాథుడిని ఆహ్వానిద్దాం అని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, అభిజిత్, తుకారం, దేవదాస్, రాజశేఖర్, అనిల్, మహేందర్, నాగేష్, కపిల్, నివృతి, నవనాథ్, సాయి, గణేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకుకూ, కాలనీ లకు ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ విరాళంగా అందించినా జీవన్ రెడ్డి..

---పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమయ్యా యాదవ్.



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జీవన్ రెడ్డి శనివారం ఘాట్కేసర్ సర్కిల్ లో నీ మా రాజు'ం కాలనీలో స్ట్రీట్ లైట్లు మరియు వినాయక మండపానికి కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి ఎల్ఈడి లైట్లు డొనేషన్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.. జీవన్ రెడ్డి కి కాలనీ వాసులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . అలాగే ఘాట్కేసర్ సర్కిల్ బోగారం లో కూడా గణేష్ ఉత్సవాల సందర్భంగా (ఎల్ ఈ డి)లైట్లు మరియు స్ట్రీట్ లైట్స్ లను పడమటి నరసింహా రెడ్డి అభ్యర్థన మేరకు కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమశీ లో నాగారం డివిజన్ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి బోగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫుట్ పాస్, జాతీయ రహదారి అక్రమదారులపై- పోలీసులు, మున్సిపల్ అధికారులు మెరుపు దాడి

ఇక మీదట ఫుట్ పాస్ ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే కేసులు నమోదు



**తూప్రాన్, సెప్టెంబర్ 12 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :-**తూప్రాన్ మున్సిపల్ ఆక్రమంగా ఫుట్పాస్, జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమాణదారులపై పోలీసులు, మున్సిపల్ కమిషనర్ మెరుపు దాడి నిర్వహించారు. ఫుట్పాస్ ను ఆక్రమిస్తే ఇకపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే ట్రాఫిక్ అంతరాయానికి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మట్టి విగ్రహాలతో గణేష్ ఉత్సవలను జరుపుకోవాలి.పర్యావరణాన్ని కాపాడాలి. నాగారం కాంగ్రెస్ నేతలు..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగారం డివిజన్‌కు 1,450 మట్టి గణేశ విగ్రహాలు రావడం జరిగింది. వీటిని నాగారం డివిజన్‌లోని అన్ని వార్డు కార్యాలయాల్లో శనివారం ఉదయం నుంచి మట్టి గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నాగారం డివిజన్ కాంగ్రెస్ నాయకుల సమక్షం లో జరిగింది. కాబట్టి నాగారం డివిజన్‌కు చెందిన అన్ని కాలనీ వాసులు, ప్రజలందరూ తమ తమ వార్డు కార్యాలయాలకు వచ్చి మట్టి గణేశ విగ్రహాలను సేకరించుకుని, భక్తిశ్రద్ధలతో గణేశుని పూజించి, పర్యావరణాన్ని రక్షించేందుకు సహకరించాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మరియు నాయకులు కోరారు.